## 341 *What can wash away my stain ?*

1. డాగు నేది మాపును
వేగ యేసు రక్త ధారే
రోగి కేయౌషథము
బాగుగా నా రక్త ధారె
॥ హా దివ్య రక్తము
ఆ బుగ్గ వినహా
యేదియు లేదుగా
యేసు యొక్క రక్త ధారె ॥

2. పాప పరిహారము
ప్రాపు యేసు రక్త ధారె
శాపపు సంహారము
స్వామి యేసు రక్త ధారె

3. ఇదే నా సుతీర్థము
యేసు యొక్క రక్తధారె
నాదు క్షమాపణము
సాధు వేసు రక్త ధారె

4. నాకు సమాధానము
నాథుఁ డేసు రక్త ధారె
సాకు నేను గానను
జయ యేసు రక్త ధారె

అను : జేకబ్ చేంబర్లేన్

## 342 *Rock of ages, cleft for me*

1. నాకై చీల్చఁబడ్డ యో
నా యనంత నగమా
నిన్ను డాగి యందునఁ
చెను మీరఁ బారెడు
రక్త జలధారలా
సక్తిఁ గ్రోలఁగా నిమ్ము.

2. నేను నాదు శక్తిచే
నిన్నుఁ గొల్లఁజాలను
కాల మెల్ల నేడ్చినన్
వేల క్రతుల్ చేసినన్
నేను చేయు పాపము
నేనె బాపఁజాలను.

3. వట్టి చేయి చాఁచుచున్
ముట్టి సిల్వఁ జేరెదన్
దిక్కు లేని పాపిని
ప్రక్కఁ జేర్చి ప్రోవుము
నా కళంక మెల్లను
యేసునాథ, పాపుము.

4. ఈ ధరిత్రియందున
నేఱు దాఁటునప్పుడు
నాదరించి నీ కడన్
నాకై చీల్చఁబడ్డయో
నా యనంత శైలమా
నన్ను c జేరఁ దీయుమా

– అగస్టస్ మాంటేగు టాన్‌లేడీ
అను : ఎచ్. హార్ప్లు



## 343 *There is a fountain filled with blood*

1. ఇమ్మానుయేలు రక్తము
ఇంపైన యూటగు
ఓ పాపి! యందు మున్గుము
పాపంబు పోవును
॥యేసుండు నాకు మారుగా
ఆ సిల్వఁ జావఁగా
శ్రీ యేసు రక్త మెప్పుడు
ప్రవించు, నాకుఁగా ॥

2. ఆ యూట మున్గి దొంగయు
హా ! శుద్ధుఁ డాయెను
నేనట్టి పాపి నిప్పుడు
నేనందు మున్గుదు.

3. నీ యొక్క పాప మట్టిదే
నిర్మూల మౌటకు
రక్షించు గొఱ్ఱె పిల్ల? నీ
రక్తంబె చాలును.

4. నా నాథు రక్తమందున
నే నమ్మి యుండినన్
నా దేవుని నిండు ప్రేమ
నే నిందుఁ జూచెదన్.

5. నా యా యుష్కాల మంతట
నా సంతసం బదే
నా క్రీస్తు యొక్క రొమ్మునన్
నా గాన మిద్దియే.

– విలియం కౌనర్
అను : ఎచ్.హార్ప్లు

# నూతన జన్మము

## 344 నూతన జన్మము

రా – శంకరాభరణము తా–ఏక

పరమ రాజ్యమునకు నరులు – తిరిగి పుట్టవలయు ననుచుఁ = బరమ గురువు యేసు క్రీస్తు – స్థిరము చేసెను ॥పరమ॥

1. వేదశాస్త్ర మెఱిఁగినట్టి – యూదుల యధికారియౌ ని = కోదే మనెడు పరిసయుండు – మదిని దలఁచుచున్ ॥పరమ॥

2. అతఁడు రాత్రివేళఁ ప్రభుని – వెతకి పోయి యెదుట స = మ్మతిని నిలిచి పిలిచి పల్కె – హితవుతోడను ॥పరమ॥

3. బోధకుండ నీవు మోక్ష – నాథుఁడౌ యెహోవ యొక్క = వేద వార్తఁ జెప్పెదవు నీ – బోధ నెఱుఁగుదున్ ॥పరమ॥